ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-1, (Jan-Mar), 2025

# అభ్యుదయ కవి ఆరుద్ర

డా. జి. వెంకట లాల్

తెలుగు ఉపన్యాసకులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జంగారెడ్డి గూడెం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్

Article Received: 19/02/2025 Article Accepted: 24/03/2025 Published Online: 28/03/2025

DOI:10.53414/Sahithyatharangini.2025.2.1.122

**స్థూల అంశం:** అభ్యుదయం అనే పదమునకు మంగళము, శుభం, పురోగమనం, ప్రగతి అనే అర్థాలు కలవు. ఆంగ్ల పదమైన 'ప్రోగ్రెస్' అన్న పదమునకు సమానార్థకంగా "అభ్యుదయం" అనే పదాన్ని వాడుతున్నాం. తెలుగు సాహిత్యంలో భావకవితా యుగం 1910 నుండి 1940 మధ్యకాలంగా చెప్పుకొంటాము. కానీ అభ్యుదయ కవిత్వం 1935 కంటె ముందే ప్రారంభమయినది. శ్రీశ్రీ గారు రాసిన “నేను సైతం" ప్రపంచాగ్నికి సమిదనొక్కటి ఆహితిచ్చాను నేనుసైతం భువన భవనపు భావుటానై పైకి లేచాను అని జయభేరి (1933) కవితల ద్వారా శ్రీశ్రీ తన ప్రాపంచిక దృక్పథాన్ని సామాజిక బాధ్యతను తెలియచేసారు. 1934లో ఎన్.జి. రంగగారి ద్వారా 1935 లో క్రాంతి గీతాల సంకలనం ఇలా సామాజిక బాధ్యతతో కూడిన కవిత్వం వెలువడింది.

అభ్యుదయ కవిత్వమంటే మార్క్సిజంనకు కట్టుబడిన కవిత్వం అనవచ్చు. ఎందుకంటే అభ్యుదయ కవిత్వం వెలువడటానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిస్థితులు ముఖ్యంగా మార్కిజం. తెలుగు సాహిత్యంలో సామాజిక చైతన్యం, శ్రామిక జన పక్షపాతం, వాస్తవికత, పీడిత జనపక్షం, సమసమాజ నిర్మాణం మొదలైన అంశాలు అభ్యుదయం కవిత్వం వలనే తెలుగు సాహిత్యంలో ప్రవేశ పెట్టబడ్డాయి.

అభ్యదయ రచయిత రాజమన్నారు ప్రకారం అభ్యుదయమంటె సమకాలీనమైన జీవన పరిస్థితులకు, రాజకీయ వాతావరణానికి, ఆర్థిక సమస్యలకు, వైజ్ఞానిక విశేషాలకు అనుగుణంగా అవసరమైన మార్పులతో విలసిల్లాలి అని నిర్వచించారు. శ్రీశ్రీ గారి ప్రకారం సాంఘిక ప్రయోజనం అభ్యుదయ రచయితల లక్ష్యం. కొడవటి గంటి కుటుంబ రావు ప్రకారం అభ్యుదయ రచనలకు దృష్టి, శిల్పనైపుణ్యం అవసరం లేదని శ్రామిక వర్గం గురించి ఏ విధంగా రాసిన అది అభ్యుదయ కవిత్వం అంటే అభ్యుదయ కవి సామాజిక అవగాహనతో సమాజ శ్రేయస్సును కోరి సమాజ పురోగతికి అవసరమైన రచనలు చేయటమే అభ్యుదయం.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-1, (Jan-Mar), 2025

**అభ్యుతయ కవిత్వంలో వాస్తవికత ప్రధానం:** అభ్యుదయ కవిత్వంను సిద్ధాంతాల పరంగా చూసినట్లయితే అభ్యుదయ కవిత్వంలో వాస్తవికత ప్రధానంగా ఉండాలి. అభూత కల్పనలకు ఆధ్యాత్మిక, ఆదర్శవాద కల్పనకి భావ జాలానికి ప్రాముఖ్యత యివ్వకూడదు. వ్యక్తి చైతన్యం కంటే సామాజిక చైతన్యం కలిగి ప్రజలను ఉత్తేజ పరిచేలా కవిత్వం ఉండాలి. అభ్యుదయ కవిత్వం ప్రస్తుత సమస్యలైన ఆకలి పేదరికం వంటి వాటితో పాటు సామాజిక చైతన్యం అనే అంశాలు కవితా వస్తువులుగా ఉండాలి. వర్ణ వివక్షతను గురించి చెప్పాలి, వర్గ దోపిడిని ప్రతిఘటించాలి, ప్రజా ఉద్యమాలను కవిత్వంలో ప్రతిఫలించేలా వ్రాయాలి. ప్రజా ఉద్యమాలను కవిత్వం ప్రోత్సహించాలి. అభ్యుదయ కవి ఎల్లప్పుడు ప్రజలను చైతన్య పరిచేలా ఉంటూ అంతర్జాతీయ దృక్పథంతో మానవాభ్యుదయాన్ని ఆశిస్తు కవిత్వం వ్రాయాలి. అభ్యుదయ కవిత్వం తెలుగు సాహిత్యానికి ప్రాపంచిక దృష్టితో పాటు భౌతిక దృక్పాథాన్ని పరిచయం చేసింది.

అభ్యుదయ సాహిత్యం అనగానే మనకు గుర్తుకు వచ్చే పేరు ఆరుద్ర, శ్రీశ్రీ తరువాత యువతరంపై ఎక్కువ ముద్ర వేసిన కవి ఆరుద్ర. అలాంటి ఆరుద్రగారి కవితలపై వ్రాసిన పరిశోదనాత్మకవ్యాసం.

**మార్చాన్:** ఏమర్రా బానిసలారా! లేవర్రా బాదితులారా! మీరే ఒక పట్టు పట్టితే పట్టేందుకు పగ్గాలుండవు కొట్టేందుకు కొరడాలుండవు లేవర్రా అనాధలారా ఏమర్రా అశాంతులారా...

బానిసలు కాని బాదితులు కాని కలిసి సాగినట్లయితే వారిని ఆపడం ఎవరితరం కాదని అదే విధంగా రష్యా, చైనా, బ్రిటన్, అమెరికా వంటి దేశాలలో ప్రజల యొక్క క్షేమాన్ని కోరే వారు అభ్యుదయ బావాల లక్ష్యాన్ని చేరుకొంటూ భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకొంటున్నారు. కాని భారత దేశంలో ఢిల్లీలో పాకీవాడిని, లాహెూర్లో టాంగావాలను, కలకత్తాలో చీకటి మనిషిని, మదరాసులో టెబుల్ క్లీనర్ వీరందరిని ప్రస్తావిస్తూ మన తలరాతని భావించక ఎవరో వస్తారని భావించక మన లక్ష్యాన్ని చేరుకొనేందుకు అందరు సంఘటితంగా సాగి చైతన్యవంతంగా ముందుకు సాగినట్లయితే స్వర్గాన్ని మనమే సృష్టించుకోవచ్చని దేవుడిపై భారం వేయకుండా స్వశక్తిని నమ్ముకొన్నట్లయితే జీవితాన్ని స్వర్గమయం చేసుకోవచ్చాంటారు.

**ఏటికేడాది:** ఉగాదినాడు తెలుగుతల్లి దిగులుపడి కూర్చుంది. ఎందుకంటే సంవత్సరాలు గడుస్తున్న సమాజంలో మార్పు రావటం లేదు. ఆశయాలు ఎన్ని ఉన్నా భాష రాని పరదేశిలాగా ఆశయం మిగిలింది. రాజకీయ నాయకులు చేసే వాగ్దానాలు కాని, ఉద్యమాలు కాని యివేమి సామాన్యుల యొక్క జీవితాలను మార్చలేవు. స్వార్ధ రాజకీయాలతో సామాన్యుని జీవితంను ముడిపెడితే రాజకీయ నాయకులు లాభపడతారు కాని అట్టడుగు వర్గానికి మాత్రం మేలు జరుగదు.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-1, (Jan-Mar), 2025

ఎంత ఎగర వేసినా గుండా ఎగుర లేదు. తిరుగుబాటు జెండా కూలికి వచ్చిన కుబేరసైన్యం తొలి వేయలేదు. కుచేల సైన్యం గుండెల లోంచి రావాలి ఉద్యమం కండలలోంచి పెరగలి. ఉద్యమం ఎత్తిన పిడికిలిలా ఎగరాలి. జెండా ఎలుగెత్తిన నినాదాలు నిండాలి. దిక్కుల నిండా ఎండమావుల కోసం చాలించు కలహం నిండు జీవితం కోసం సాగించు పోరాటం. ఉద్యమంలు ఎప్పుడైనా బాద పడిన గుండెలలో నుండి చేసినవి మాత్రం అసలైన ఉద్యమంలు. స్వార్థ ప్రయోజనాల కోసం చేసే ఉద్యమాలు ఎప్పుడు సఫలికృతం కావు. అణగారిన జీవితాల కోసం పోరాటం సాగిస్తే అదే అసలైన ఉ ద్యమం.

**దారిద్ర్య విద్రావణం:** అను గరీభి హటావో, అక్కు పక్షులెందరో తక్కువ కూలికి రెక్కలు ముక్కలు చేసుకుంటే తప్ప ఒక్క ధనికుడు పెక్కుల లక్షల వెనకేయలేడు కోటిమంది నోటిముందు కూట్లో దుమ్ముకొనితేనె తప్ప కోటీశ్వరుడు కుబేరుడిగా అవతరించలేదు.

ఎన్నికల సమయంలో సామాన్యుడు కాస్తా సదా మాన్యుడు అవుతాడని, దేశం రత్న గర్భ అయిన సామాన్యుని నివాసం మాత్రం మట్టిదిబ్బ సామాన్యుడికి కలలో కూడ కాయకష్టం కన్పిస్తుంది. కాని నిజ జీవితం మాత్రం కష్టాల మయంగా ఉంటుంది. శ్రామికుడు ఎప్పుడు ఆశావాహ దృక్పధమును కలిగి ఉండాలి. ఎందుకంటే ఈ ప్రకృతిలో వేటికి పక్షవాతం అన్నది లేదు. ఎంతో మంది కష్టపడితేనే ఒక సుందర భవనాన్ని నిర్మిస్తారు. కాని దానిపై విజయకేతనం ఒకరే ఎగర వేస్తారు. ఈ వ్యవస్థ మొత్తం స్వార్థం, అధికారంతో కూడి ఉన్నది. ప్రస్తుత కాలంలో సంచులున్న వాడిదే రాజ్యం.

"కష్ట జీవులు సృష్టిస్తారు ఐశ్వర్యం కల వాళ్లు పంపిణీ చేస్తారు దారిద్ర్యం దళారీలు బలుస్తారు మధ్యలో దరిద్రులు పడిపోతారు జీవన రథంలో"

ప్రస్తుత కాలం పెట్టుబడిదారి వ్యవస్థదే రాజ్యం ఏలుతుంది శ్రామిక వర్గం సంపద సృష్టిస్తే, దానికి ప్రతిఫలంగా పెట్టుబడిదారి వ్యవస్థ వారికి దారిద్ర్యాన్ని ప్రతిఫలంగా వస్తుంది. పెట్టుబడిదారి వ్యవస్థ వాగ్దానాలు చేస్తూంటే శ్రామిక వర్గం వాటిని నమ్ముతుంది. కాని శ్రామిక వర్గంనకు నిజం తెలియనంత వరకే వారి ఆటలు సాగుతాయి. ఎప్పుడైతే అసలు నిజం తెలుస్తుందో అన్నింటికి తెగించిన శ్రామిక వర్గం సంఘటితం అయితే పెట్టుబడిదారి వ్యవస్థ నిప్పులపై నీళ్లు చల్లినట్లుగా ఎదో కొద్ది సంస్కరణలు చేసినట్లుగా నటిస్తుంటారు.

"ఎందరో ఒకటైనప్పుడు అందరూ పోరాడినప్పుడు దరిద్రానికి నిశోత్సర్గం దరణీలోనే సమతా స్వర్గం"

పోయే వాడి వెంట ధనం రాదు, కాని శ్రీమంతుడు తన ధనాన్ని తన వారసులకు యిచ్చిపోతాడు. ప్రజాస్వామ్యం అన్నది ఉన్న వారికి మాత్రమే. ఇదంతా గ్రహించిన విద్యార్థులు, కార్మికులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎవరి దరిద్రాన్ని వారే రూపుమాపు కోవాలని, అందుకే అందరు ఒకటై పోరాడినప్పుడు మాత్రమే అందరి జీవితాలు సుఖమయం అవుతాయి.

శ్రమించే వారికే ప్రతి ఫలం దక్కాలన్న నినాదంను అంది పుచ్చుకొని ఆరుద్రగారు తన రచనలు చేసారు. సమ సమాజ స్థాపన ద్వారా పేద ధనిక అంతరాలు తొలగుతాయనేవి అభ్యుదయ వాదుల దృక్పథం. బానిసలు ఎప్పుడు బానిసలుగా ఉండకూడదు అంటూ అందరు సంఘటితం అయితే బానిసతత్వంనుండి బయటపడచ్చు. పెట్టుబడిదారి వ్యవస్థ ఎప్పుడు శ్రామిక వర్గంను మోసం చేయాలనే చూస్తుంది. అది గ్రహించిన శ్రామిక వర్గం ఎదురు తిరిగితే ఎదో కంటి తుడుపు చర్యలు చేస్తుంది అంటూ ప్రస్తుతం ఉన్న పెట్టుబడి దారుల తత్త్వంను ఆరుద్ర గారు వివరించారు.

**ముగింపు:** పైన పేర్కొన్న కవితలు 'చంద్రుడికో నూలుపోగులా ఆరుద్ర గారి అభ్యుదయ కవిత్వం గురించి చెప్పినవి. అభ్యుదయ సాహిత్యం అశాస్త్రీయతకు తావివ్వదు. శ్రామికుల పక్షాన నిలుస్తుంది. అలా శ్రామికుల పక్షాన నిలుస్తూ ఆరుద్రగారు అభ్యుదయ కవితా లక్షణాలన్ని తన కవిత్వంలో చూపించారు.

**ఆధార గ్రంథాలు:**

1) తెలుగులో కవిత్వ నియయాలు - ప్రచురణ - తెలుగు అకాడమి., 2002
2) ఆధునికాంధ్ర గేయ కవిత్వం డా॥ జి. చెన్న కేశవ రెడ్డి., 1997
3) ఆరుద్ర రచన కవితలు (విపుల సంకలనం) క్వాలిటీ పబ్లిషర్స్, 1985.